


**లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్‌తో అవార్డు గ్రహీతలు**

# భూగర్భ, గనుల శాస్త్రవేత్తలకు అవార్డులు

- **అవార్డు గ్రహీతల్లో రాష్ట్రానికి చెందిన వారు 13 మంది**

న్యూఢిల్లీ, న్యూస్‌టుడే: రాష్ట్రానికి చెందిన 13 మంది భూగర్భ శాస్త్రవేత్తలు, గనుల సాంకేతిక నిపుణులు లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ చేతులమీదుగా 2010 ఏడాదికి గాను 'నేషనల్ జియోసైన్స్' అవార్డులు అందుకున్నారు. దేశవ్యాప్తంగా ఖనిజ అన్వేషణ, గుర్తింపు రంగంలో విశేషసేవలందిస్తున్న 43 మంది నిపుణులను ఈ అవార్డులకు ఎంపిక చేశారు. కేంద్ర గనులశాఖ సహాయ మంత్రి దిన్షా జె.పటేల్ నేతృత్వంలో గురువారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మీరాకుమార్ వీరికి అవార్డులు ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న రాష్ట్రానికి చెందిన వారిలో హైదరాబాద్ ఆటమిక్ మినరల్ డివిజన్‌కు చెందిన పెరకలపూడి నాగేశ్వరరావు, మోహన్‌బాబు వర్మ, ప్రేమ్ బల్లభ్ మిథాని, నాగ్‌పూర్‌లోని సీఐఎంఎఫ్ఆర్‌కు చెందిన మోరె రాములు, హైదరాబాద్‌లోని నేషనల్ జియోగ్రఫికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో విధులు నిర్వహిస్తున్న రవిప్రకాశ్ శ్రీవాస్తవ, బి.ఆశాలత, నరేశ్ కుమార్ ఠాకూర్, పసుపులేటి ప్రసాద్‌రావు, హైదరాబాద్‌లోని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్‌కు చెందిన తుమ్మల శ్రీనివాసకుమార్, వి.అజయ్‌కుమార్, వి.వి.సత్యనారాయణ, సీహెచ్.పతంజలి కుమార్, ఎంవీ సునంద ఉన్నారు. వ్యక్తిగత విభాగంలో అవార్డు అందుకొన్న వారికి రూ.2 లక్షలు చొప్పున బృంద విభాగంలో అవార్డు గెలుచుకున్నవారికి రూ.60వేల చొప్పున నగదు బహుమతి అందజేశారు.